6

# క్రీస్తు రాకడను గూర్చిన తప్పుడు ఉపదేశాలు

క్రీస్తు రెండవ రాకడను గూర్చిన బైబిలు ఉపదేశానికి సరిపోని పలు విషయాలు బోధింపబడుతున్నాయి. వీటిలో (1) ఆనంద పారవశ్యము, (2) క్రీస్తు ప్రభువు ప్రవచనానికి వక్ర భాష్యము, (3) "క్రీ.శ. 70 సిద్ధాంతము," (4) క్రీస్తు విరోధి మరియు హార్ మెగిద్దోనులను గూర్చి తప్పుడు భావన - అనేవి ఉన్నాయి. ఈ ఉపదేశాలను లేఖనపు వెలుగులో పరిశీలించుదాం.

## ఆనంద పారవశ్యమనేది ఉంటుందా?

క్రీస్తు రెండవ రాకడలో జరిగే సంభవాలను గూర్చిన బైబిలు సందేశాన్ని గుర్తించాం. వెయ్యేండ్ల పరిపాలన వాదులు - క్రీస్తు రాకతో భూమిమీద వెయ్యేండ్ల పరిపాలన వస్తుందని నమ్మేవారు పలు నిర్ణయాలకు వచ్చారు. (1) ఆకాశంలో క్రీస్తువారి ప్రత్యక్షత రహస్యంగాను, తటాలునను జరుగుతుందని, అది సజీవులును మృతులునైన నీతిమంతులకు మాత్రమే కన్పిస్తుందని, అప్పుడు వారు మాత్రమే లేపబడతారనేది - ఒకటి. (2) వీరిని మాత్రమే ప్రభువు తనతో కూడ ఉండడానికి ఆకాశంలోనికి కొనిపోతారని, అక్కడ వారు ఏడేండ్లు "ఆనంద పారవశ్యంలో" (ఏడేండ్లు పెండ్లి విందులో) మునిగి పోతారనేది - రెండు. (3) ఆ ఏడేండ్ల కాలంలో, క్రీస్తు విరోధి (బైబిల్లో లేని క్రొత్త పేరు అంతిక్రీస్తు) భూమిమీద పరిపాలిస్తూ గొప్ప ఉపద్రవాన్ని (మహాశ్రమలను) కలిగిస్తాడనేది - మూడు. (4) ఆ కాలంలో, యూదులు మార్పునొంది అనేకులను విశ్వాసులుగా చేస్తారనేది - నాల్గు. (5) ఆ ఏడేండ్ల అంతంలో, క్రీస్తు విరోధి (అంతిక్రీస్తు) పరిశుద్ధులకు విరోధంగా తన సైన్యాలతో హర్మోగెద్దోను యుద్ధం చేస్తాడనేది - అయిదు. (6) క్రీస్తు తన పరిశుద్ధులతో దిగివచ్చి క్రీస్తు విరోధిని (అంతిక్రీస్తును) నశింపజేసి, దుష్టులకు తీర్పుతీర్చి, వారిని శిక్షించి, యెరూషలేములో దావీదు సింహాసనం మీద కూర్చుండి వెయ్యేండ్లు పాలన చేస్తారనేది - ఆరు.

ఆనంద పారవశ్యమనే ఈ సిద్ధాంతం బైబిల్లో తేటగా ఉన్న అనేక ఉపదేశాలకు వ్యతిరేకంగా నిలుస్తుంది:

ఆనంద పారవశ్యాన్ని నిలబెట్టడానికి ఉపయోగించే ప్రియమైన వచనం, 1 థెస్స. 4:14-17, యిలా అంటుంది: "ఆర్భాటముతోను ప్రధానదూత శబ్దముతోను, దేవుని

బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును" రహస్యంగా అరుదెంచాలని క్రీస్తు ప్రభువు సంకల్పించియుంటే, ఆయన యింతటి గొప్ప చంచలనాన్ని తప్పక అంగీకరించరు, ఆయన రాకడ తటాలున వచ్చేదే కాని రహస్యంగా జరిగేది మాత్రం కాదు.

యోహాను 6:40 ప్రకారం, నీతిమంతుల దేహాలు అంత్య దినమున లేపబడవలసిందే, వెయ్యేండ్ల పరిపాలనావాదుల ప్రకారం, ఆలాటి సంఘటన "అంత్య దినమున" జరుగ కూడదు. (ఎందుకంటావా) ఆనంద పారవశ్యపు సిద్ధాంతం బోధిస్తున్నట్టు, వెయ్యేండ్ల పరిపాలనకు ఏడేండ్లు ముందు, అది జరగాలి. అంతానికి ముందు కొద్దికాలం గడవాలి.

యోహాను 5:28, 29 ప్రకారం, మృతులందరు – నీతిమంతులును, దుష్టులును ఒకేసారి లేస్తారు – ఒకే గడియలో. ఆనంద పారవశ్యపు సిద్ధాంతం – వెయ్యేండ్ల పరిపాలన అనేవారి సిద్ధాంతానికి ముందు నీతిమంతులు లేపబడతారు, దుష్టులు ఆ తరువాత లేపబడతారు అని అంటారు. రెండు వేర్వేరు శరీర పునరుత్థానాలను గూర్చి బైబిలు ఏమియు బోధించుట లేదు.

గోధుమలు గురుగుల ఉపమానంలో – నీతిమంతులు దుష్టులు ఒకేసారి, యుగ సమాప్తియందు పక్వమౌతారని ప్రభువు తెలిపారు. జనులలోనుండి దుష్టులు ఏరబడి శిక్షింపబడతారు. నీతిమంతులు ఆయన రాజ్యములో తేజరిల్లుదురు (మత్తయి 13:24-30, 36-43).

గురుగులను గూర్చిన ఉపమానంలో తెలిపిన పాఠమే వలను గూర్చిన ఉపమానం లోను బోధించారు. "ఆలాగే యుగసమాప్తియందు జరుగును. దేవదూతలు వచ్చి నీతిమంతులలోనుండి దుష్టులను వేరుపరచి వీరిని అగ్నిగుండములో పడ వేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును" అని ఆయన అన్నారు (మత్తయి 13:47-50). దుష్టులలోనుండి నీతిమంతులు పోగుచేయబడుదురని గాక, నీతిమంతులలోనుండి దుష్టులు పోగుచేయబడుదురని ఆయన బోధించారు.

ప్రభువు ఉపమానాల్లో ఉన్న సత్యాన్నే, 2 థెస్స. 1:6-10లో పౌలు బోధించాడు: ప్రభువు మరల వచ్చినప్పుడు దుష్టులు శిక్షింపబడతారు. ప్రభువు ప్రత్యక్షమైనప్పుడు, "దేవునినెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చే"స్తారని 8వ వచనంలో పౌలు చెప్పాడు. "అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు" అని కూడ పౌలు వివరించాడు (9 వ.).

పునరుత్థానం పొందిన అనేక సహోదరులలో క్రీస్తు మొదటివారు (రోమా 8:29). తరువాత పునరుత్థానంలో, ఆయన ప్రత్యక్షమైనప్పుడు, అతనివారు కూడ చేర్చబడతారు. మరియు రాజ్యమును తన తండ్రికి అప్పగించడంతో, 1 కొరింథీ 15:22-27 అంతం వస్తుంది. ఈ లేఖనం ఆనంద పారవశ్యానికి గాని, వెయ్యేండ్ల పరిపాలనకు గాని సమయమియ్యదు. యేసు తిరిగివచ్చినప్పుడు, అందరు భూమిమీదనుండి ఎత్తివేయ బడతారు, అదే అంతం.

2 పేతురు 3:3-13లో – ఆకాశములును భూమియు మహావేండ్రముతో లయమై పోతాయని పేతురు బోధించాడు. ఆనంద పారవశ్యానికి గాని, భూమిమీద వెయ్యేండ్ల

పరిపాలనకు గాని ఈ లేఖన భాగం అవకాశమివ్వదు సరిగదా, ఆనంద పారవశ్యం తరువాత జరుగుతాయనే సంఘటనలకు భూమి యొక్క ఉనికి కూడ ఉండదు.

ఆనంద పారవశ్యం అనే సిద్ధాంతం దానియేలు 2, 9; మత్తయి 24: మార్కు 13, లూకా 21ల్లోని క్రీస్తువారి ప్రవచనాలను అక్షరార్థంగా వ్యాఖ్యానించడంవలన వచ్చింది. వాస్తవానికి, యితర లేఖనాలలో ఉన్న తేటైన ఉపదేశాన్ని ఉల్లంఘించే ఏ సిద్ధాంతమైనా తప్పక తప్పైయుండాలి.

## యెరూషలేము నాశనం - యేసు రాకడ

మత్తయి 24, మార్కు 13, లూకా 21లోని ప్రభువు వారి ప్రవచనాలను, భవిష్యత్తులో రానైయున్న క్రీస్తు రాకడను వర్తింప జేసేలా ఎక్కువమంది వ్యాఖ్యానిస్తారు. క్రీ.శ.70లో జరిగిన సంఘటనలను వీటికి కొందరు (కొద్దిమంది) వర్తింపజేస్తారు, వీరి బోధను తరువాత చూడబోతాం. ఈ వ్యాఖ్యానాలలో ఏ ఒక్కటీ సరియైనది కాదు. ఈ లేఖన భాగాల్లోని ప్రభువువారి ప్రవచనాలు రెండింటికి వర్తిస్తాయి. మత్తయి 24:3లో, యెరూషలేము దేవాలయ నాశనానికి సంబంధించిన సూచనలను గూర్చియు, యుగ సమాప్తిని గూర్చియు - ఆయన శిష్యుల ప్రశ్నలకు ప్రభువు అందులో బదులిస్తున్నారు. లూకా మాత్రం - యెరూషలేము నాశనానికి సంబంధించిన సంఘటనలను రికార్డు చేయగా, మత్తయి మార్కులైతే క్రీస్తు రెండవ రాకడ సంభవాలను కూడ సూచించారు.

మత్తయి 24లోని చర్చకు ఆరంభంలో, యెరూషలేము నాశనానికి నడిపించే సంఘటనలను ప్రభువు వర్ణించారు (4-14 వచనాలు). యోరూషలేము దళములతో ముట్టడి వేయబడినప్పుడు, దాని నాశనము సమీపమైయున్నట్టు వారు గ్రహించాలని ఆయన సూచించారు. దాని నాశనానికి సంబంధించిన మహా శ్రమలనుండి వారు తప్పించుకొనునట్లు దానిని విడిచి పారిపోవాలని వారు బోధింపబడ్డారు (15-22 వచనాలు; లూకా 21:20-24). యెరూషలేము నాశనము, ఇశ్రాయేలు దేశ పతనాన్ని ఆవరించియున్న సంఘటనలను గూర్చి ప్రభువు తన శిష్యులైనవారికి ఉపమానాల ద్వారా తెలిపారు (23-34 వచనాలు). దానివెంట ఆయన రెండవ రాకడను గూర్చి చర్చించారు (23-34). దీని తరువాత ఆయన తన రెండవ రాకడను గూర్చి చర్చించారు (36-51 వచనాలు).

పలు కారణాలను బట్టి 34వ వచనం ఈ చర్చలో (బ్రేకు) విభజనను సూచిస్తుంది:

34వ వచవానికి ముందు చెప్పబడిందంతా “ఈ తరము” అని ఆయన అన్నప్పుడు జీవించుతున్నవారి జీవిత కాలంలో నెరవేర్చబడవలసియున్నది. ఆయన మాట్లాడుతున్నవారి జీవితకాలాన్ని “ఈ తరము” అని తన పరిచర్య కాలంలో ప్రభువు క్రమంగా సూచించారు.[1] దీనికి మినహాయింపు వింతగా కన్పిస్తుంది.

మొదటి భాగంలో, “ఆ దినములు” అని పలికారు (19, 22, 29 వచనాలు); అయితే 34వ వచనం తరువాత, రెండవ భాగాన్ని గూర్చి ఆయన మాట్లాడుతూ, “ఆ దినము” అని ఆయన సూచించారు (36 వ.). కడవరి తీర్పుకు సంబంధించిన ఆయన

రాకడను గూర్చి “ఆ దినము” అని ఆయన క్రమంగా సూచించారు.[2]

మొదటి భాగంలో, యెరూషలేము నాశనానికి ముందు సంఘటనలను గూర్చి ప్రభువు వర్ణించారు (5-14 వచనాలు); నాశనము సమీపంగా ఉందని గురుతులు సూచించాయి (15 వ.; దీన్ని లూకా 21:20-24తో పోల్చి చూడు). రెండవ భాగములోని “ఆ దినము” (36 వ.)-గురుతులతోగాని హెచ్చరికలతో గాని కూడియున్నది కాదు. జల ప్రళయం ఎలా వచ్చిందో, లేక దొంగ ఎలా వస్తాడో అలా వచ్చేది (36-43 వచనాలు).

మొదటి భాగంలో, ఆ గురుతును చూచి, గ్రహించినవారు పారిపోవాలని ప్రభువు సూచించారు (16 వ.). ఆ గురుతు, ఆ హెచ్చరికను బట్టి, యొర్దాను నదిని దాటి యెరూషలేము యూదయులనుండి క్రైస్తవులు క్షేమంకొరకు పెల్ల అనే చోటికి పారిపోయారు.[3] అయితే రెండవ భాగంలోని సంభవాలు ఎంత ఎదురు చూడనంతగా జరుగుతాయంటే, అది సంభవించేవరకు ఎవనికిని తెలియదు (39 వ.). ఎవరు పారిపోలేరు, ఎందుకంటే ఏ సూచనయు అనుగ్రహింపబడదు. గనుక మనం అన్ని వేళ్లలా సిద్ధంగా ఉండాలి (37-51ఎ వ.).

యెరూషలేము నాశనానికి ముందు ప్రభువు వర్ణించిన సంఘటనలను ఆయన రెండవ రాకడ సూచనలుగా వర్తింపజేసేవారు ఆయన మాటలను తప్పుగా వర్తింప చేస్తున్నారు (4-34 వచనాలు). వీటిని ఆయన రెండవ రాకడ సూచనలుగా ఉపయోగించ కూడదు, అయితే, అవి యెరూషలేము, ఇశ్రాయేలు పతనానికి నడిపించే సంఘటనలను గూర్చిన వర్ణనయే.

మత్తయి 24:29-31ని బట్టి, కొందరు ఈ వ్యాఖ్యానానికి ఆక్షేపణ చెప్పుతారు. ఈ ప్రతిపాదనలు అక్షరార్థంగా తీసికోకూడదని, విశేషణంగానే తీసుకోవాలని వారు గ్రహించలేకపోతున్నారు. ఎందుకంటే, ఒక దేశ పతనాన్ని వర్ణించే పాత నిబంధన ప్రవక్తల భాషచే వారు ఆవరించబడియున్నారు.[4] అంతేకాదు, మత్తయి 24:30లో యెరూషలేము నాశనం చేయడానికి వచ్చే క్రీస్తు “రాకడ” ఆయన రెండవ రాకడగా భావించకుండ, ఇశ్రాయేలు దేశాన్ని శిక్షించేదిగా ఎరుగవలసియుంది. “ఈ సంగ తులు” జరుగుట వారు చూచినప్పుడు (మత్తయి 24:33), ఆయన సమీపంగా ఉన్నారని, యెరూషలేమును నాశనం చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నాడని వారు గుర్తిస్తారు. ఆది క్రైస్తవులు చేసినట్టే, వారు కొండలకు వెళ్లాలని ఎరిగియున్నారు. ఈ ప్రవచనాన్ని బట్టి, ఈ కార్యములు జరుగుట వారు చూచినప్పుడు, యెరూషలేముపై పగతీర్చుకొనడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్టు ఈ గురుతులను చూచారు. ఏదియెలాగున్నా, “ఆ దిన మున,” అంటే ఆయన రెండవ రాకడ దినమున, ఏ విధమైన గురుతును గాని, హెచ్చరికను గాని, లేక తప్పించుకునే అవకాశంగాని ఉండదు.

## క్రీ.శ. 70 సిద్ధాంతం

మత్తయి 24 అంతయు, యింకను యితర లేఖన భాగాలను - కొందరు క్రీ.శ.

70, యెరూషలేము నాశనమునకే వర్తింప జేస్తారు. ప్రభువు ఆ సమయములో తిరిగివచ్చి, మృతులైన వారినందరిని లేపి, వారికి తీర్పు తీర్చినట్లు వారు నమ్ముతారు. అప్పటినుండి మరణ సమయముననే తీర్పుతీర్చబడి, అటు పరలోకానికో యిటు నరకానికో వెంటనే పంపివేయబడతారని – వారు నమ్ముతారు.

ఇక్కడ యివ్వబడిన ఈ సమాచారము, ఈ సిద్ధాంతం తప్పని సూచిస్తుంది. "అంత్య దినము" మరియు దానిని ఆవరించియున్న సంగతులను కూడ ఈ తప్పుడు భావనతో సమన్వయపరచ వీలుపడదు – లేక సమాధానపరచ (భేదమును తొలగించ) వీలులేదు.

తనయందు విశ్వాసముంచినవారు "అంత్యదినమున" లేపబడతారని ప్రభువైన యేసు తెలియజేశారు (యోహాను 6:39, 40). "అంత్యదినమున" తీర్పుతీర్చడానికి ఆయన చెప్పిన మాటయే ఆధారమైయుంటుంది (యోహాను 12:48). యెరూషలేము నాశనము "అంత్య దినము" కాలేదు. ఎందుకంటే, దాని నాశనానికి అనేక దినాలు పట్టాయి. "అంత్య దినము" లేక "చివరి దినము" అని ప్రభువు సూచించేది భూమియొక్క చరిత్రకు చివరి దినమైయుంటుంది. భూమి తన యిరుసు మీద తిరుగకుండ, యికను దినాలే ఉండడానికి వీలుండదు. మృతులు బ్రతికింపబడి తీర్పుతీర్చబడేది చివరి దినాన – "అంత్య దినాన." భూమి లయపరచబడేది కూడ ఆ చివరి దినానే. క్రీ.శ. 70 ఆ దినము కానొల్లదు (కాదు). క్రీస్తు రాకడకు ముందటి "అంత్యదినములలోని" సంఘటనలు (2 పేతురు 3:3) భూమి ఆకాశములు లయమైపోయే "అంత్యదినము" నకు నడిపిస్తాయి.

## క్రీస్తు విరోధి మరియు హార్ మెగిద్దోను

మత సంబంధమైన కొన్ని గుంపులు క్రీస్తు విరోధి (అంతి క్రీస్తు) హార్ మెగిద్దోను యుద్ధానికి అధిక ప్రాముఖ్యతనిచ్చి మాట్లాడుతారు గనుక ఈ రెండు అంశాలను గూర్చి మనం ప్రస్తావించవలసియుంటుంది.

"క్రీస్తు విరోధిని" గూర్చి యోహాను ప్రతిపాదించి, యిప్పుడును "అనేకులైన" క్రీస్తు విరోధులు బయలుదేరియున్నట్టు సూచించాడు (1 యోహాను 2:18; 2 యోహాను 7). క్రీస్తు శరీరధారియై వచ్చెననియు (2 యోహాను 7) యేసే క్రీస్తైయుండి, దేవుని యొద్దనుండి వచ్చెననియు అంగీకరింపనివాడు క్రీస్తు విరోధియైయున్నట్టు యోహాను సూచించాడు (1 యోహాను 2:22; 4:3). ప్రపంచ సైన్యానికి అతడు సైనిక నాయకుడై క్రీస్తుకు విరోధంగా యుద్ధం చేసే ఒక సైన్యాధికారిగా గాని, 2 థెస్స. 2:3లో ఉన్నట్టి "ధర్మ విరుద్ధ పురుషుడు"గా గాని లేఖనాల్లో వర్ణింపబడలేదు. దానికి బదులు, వారందరు (క్రీస్తు విరోధులందరు) మతపరమైన మోసగాళ్లుగా వర్ణింపబడ్డారు (2 థెస్స. 2:10; 2 యోహాను 7).

హార్మెగిద్దో (ప్రకటన 16:14–16), అంటే మెగిద్దో కొండ కావచ్చు. ఇక్కడ గతంలో అనేక యుద్ధాలు జరిగాయి. క్రీస్తువారు వెయ్యేండ్లు పరిపాలిస్తారని, దానికి ముందు క్రీస్తుకు విరోధంగా క్రీస్తు యుద్ధం చేయడానికి దుష్టులనందరిని సమకూర్చుతాడని ఈ

జనుల నమ్మిక. అయితే ప్రకటన 16:14-16లో యుద్ధానికి సమకూడింది క్రీస్తు విరోధులని కాక, “దయ్యముల ఆత్మలు” అని చెప్పబడ్డాయి. అయినా యుద్ధమని అక్కడ సూచింపబడింది నీతికి దుర్నీతికి మధ్య జరిగే పోరేగాని ప్రత్యక్ష యుద్ధం కాదు సుమీ.

క్రీస్తు విరోధులు మతసంబంధమైన మోసగాళ్లు (సామూహికంగా గాని లేక వ్యక్తిగతంగాగాని) హార్ మెగిద్దోనుతో జతకూడారంటే, సత్యానికి విరోధంగా వారు పోరుకు దిగారు అది నిరంతర యుద్ధంగా పేర్కొనబడిన రెండింటితో బైబిలు సంబంధం పెట్టుకొనదు గనుక, వాటితో సంబంధం పెట్టుకొనడం ఊహాగానంలో పయనించడమే.

## ముగింపు

క్రీస్తు రెండవ రాకడను గూర్చిన సమాచారమంతా లేఖనాలు మనకు అందించినది మాత్రమే. ఆయన తిరిగి ప్రత్యక్షమయ్యే దాన్ని మనం లేఖనముల చేతనేగాని, మానవ ఊహాగానాలచేత గ్రహించ కూడదు.

---

సూచనలు

[1]మత్తయి 11:16; 12:41, 42, 45; 23:36; మార్కు 8:12; లూకా 11:29-32, 50, 51; 17:25 చూడు (ప్రత్యేకించి మత్తయి 23:36ను గమనించు). [2]మత్తయి 7:22; 1 కొరింథీ. 1:8; 5:5; 2 కొరింథీ. 1:14; ఫిలిప్పీ. 1:6, 10; 2:16; 1 థెస్స. 5:2; 2 థెస్స. 2:2; 2 తిమోతి 1:18; 4:8; 2 పేతురు 3:10 చూడు. [3]ఇసూబియస్, సంఘ చరిత్ర, III.5 [4]యెషయా 13:9, 10; 34:5-10; యెహెజ్కేలు 32:7, 8; యోవేలు 2:10 చూడు.